## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.24-09-2022 శనివారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 22-09-2022.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/108- ది.29-08-2022 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/109- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శిల్కో షోరూమ్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.13-05-2022న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.02-06-2021వ తేది సాయంత్రము గం.4.00 గం.లకు ఎస్టేట్ ఆఫీసరు గారి కార్యాలయములో టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండరు నందు ఆఫర్ చేసిన లీజు మొత్తము వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

శిల్కో షోరూమ్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము:

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన లీజు మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | దరావతు శ్రీనివాస నాయక్ (హెచ్చు పాటదారుడు) | 8,34,720/- | 14,25,000/- | 11,00,016/- | 2,09,000/- |
| 2 | డి.బాలసుబ్రహ్మణ్యం | 8,34,720/- | 14,20,000/- | 8,90,001/- | 2,10,000/- |
| 3 | యస్.సురేంద్రబాబు | 8,34,720/- | 8,55,000/- | 8,55,678/- | 2,08,680/- |
| 4 | పి.మణిదీప్ | 8,34,720/- | 8,75,000/- | 9,16,000/- | 2,08,680/- |
| 5 | టి.రాజేంద్ర ప్రసాద్ | 8,34,720/- | 12,95,000/- | 10,55,555/- | 2,10,000/- |
| 6 | యం.రామకృష్ణ | 8,34,720/- | 12,10,000/- | 9,10,116/- | 2,09,000/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము హెచ్చు పాటదారు అయిన శ్రీ దరావతు శ్రీనివాస నాయక్, S/o.డి.బోజ్యా నాయక్ గారు రూ.14,25,000/-లను బహిరంగ వేలములో కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో 25% అనగా రూ.2,09,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్ నెం.383272, ది.01-06-2022, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. బ్యాలెన్సు లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరము కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109855/2021 – E.No.8675)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.46, తేది.19-07-2022 నందు వాయిదా వేయడమైనది & స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.78, తేది.29-08-2022 నందు వాయిదా వేయడమైనది.)***

3/110- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చిన్న చిన్న వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ కొరకు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం. లు, 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను - 1 నెం. లను కృష్ణా జిల్లా యస్. సి, యస్. సి. సొసైటీ లిమిటెడ్ (యస్. సి. కార్పోరేషన్ వారు) సఫాయి కర్మచారి లబ్దిదారులకు NSKFBC 2016–2017 పధకం క్రింద మంజూరు చేసి, వాటిని 5 సంవత్సరముల కాలం పాటు అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు ట్రై పార్టీ ఒడంబడిక చేసుకొనబడినది. సదరు ఒడంబడికపై గౌరవనీయులైన స్థాయి సంఘము వారు 11 నెలలు వినియోగించుటకు SCR No.SC/2020-2021/14/86, తేది.07-10-2021న ఆమోదించినారు.

కావున స్థాయి సంఘము వారి ఆమోదము ప్రకారముగా వాహనాల యొక్క అద్దె ప్రాతిపదికన వినియోగించు కాల పరిమితి తేది.30-09-2022 నకు ముగియచున్నందున, అధికారుల ఆదేశాల మేరకు మరియొక 11 నెలల కాలం పాటు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం.లు మరియు 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 1 నెం.లను అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు అంచనాలను తయారు చేయడమైనది.

| *Sl. No.* | *Name of the Safai Karmachari Group* | *Type of Vehicle* | *Monthly Hire Charges including EMI, Salaries, Maintenance and Margin Rs.* | *Period* | *Total Amount Rs.* |
|---|---|---|---|---|---|
| 1 | Damini Safai Karamchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 2 | Amruthavarshini Safai Karamchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 3 | Kavyasri Safai Karamchari Group, Vijayawada | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 4 | V.Suresh & Others | 6000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,34,000/- | 11 Months | 14,74,000.00 |
| | | | | **TOTAL** | **49,39,000.00** |

కావున పైన తెలిపిన లబ్దిదారుల గ్రూప్ ల నుండి వాహనములను అద్దె ప్రాతిపదికన మరియొక 11 నెలల కాలానికి వినియోగించుటకు అందు నెలవారీ అద్దె ఛార్జీలు, ఇఎంఐ, జీతాలు, నిర్వహణ మరియు మార్జిన్ లతో కలిపి 4 వాహనాలకు గాను అగు మొత్తము వ్యయము రూ.49,39,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నిధుల నుండి చెల్లించుటకు మరియు వాహనములకు అవసరమగు ఇంధనమును విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఇచ్చుటకు గాను స్థాయి సంఘుము వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి1- 101415/2019)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.88, తేది.29-08-2022 నందు వాయిదా వేయడమైనది.)***

4/111- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 విభాగము నందు స్థానిక 8వ డివిజన్ వెల్లంకి రామమోహనా రావు రోడ్డు బాగా పల్లంగా ఉండుట వలన మరియు డ్రైయిన్స్ లేనందున ప్రస్తుతం ఆ రోడ్డులో వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. ది.21-07-2022న విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గౌరవ మేయర్ గారి ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ మీటింగ్ నందు తూర్పు నియోజకవర్గ ఇంఛార్జి గారు సదరు రోడ్డు మరియు డ్రైయిన్స్ ను నిర్మాణము చేపట్టవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారిని కోరియున్నారు. కావున ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ముందుగా స్థలమును పరిశీలించి ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు మరియు డ్రైయిన్స్ కు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘుము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No. | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 8 | Providing CC Road and CC drains to Vellanki Rama Mohan Rao St., in 8th Division. | 26.00 |
| | | **Total** | **26.00** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.26.00 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘుము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-115008/2022)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.96, తేది.29-08-2022 నందు వాయిదా వేయడమైనది)***

5/112- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 MA&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.83 MA&UD, తేది.15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు ఆర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| *Sl.No.* | *Name of the Ex-serviceman* | *Assessment No.* | *Property tax half year Rs.* |
|---|---|---|---|
| 1 | Sri Borra Anjaneyulu | 1073244987 | 580/- |
| 2 | Sri Yerasani Sudarsan Babu | 1073183060 | 565/- |
| 3 | Sri Bobba Pandu Ranga Reddy | 1073237047 | 393/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.AC-II/A5-121036/2019)

6/113- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్యూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు మూడు జటాయు వాహనములను ఉపయోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం ఈ వాహనముల యొక్క

ఆపరేషన్ మరియు నిర్వహణ కాల పరిమితి ముగియనున్నందున అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 9 నెలలు (270 రోజులు) వరకు వినియోగించుటకు అంచనా ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనామొత్తము |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్యూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు 3 నెం. ల జటాయు వాహనములను 6 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు 3 వాహనాలు x 8గంటలు రోజుకు x 270 రోజులు (నెలకు 30 రోజులు పని దినాలు x 9 నెలలు) x రూ.708/-లు ఒక గంటకు మరియు అత్యవసర దృష్ట్యా యంత్రం డిపార్ట్‌మెంట్ ద్వారా అవసరమైన 8 గంటల షిఫ్ట్‌తో పాటు ఏ సమయంలోనైనా అమలు చేయబడుతుంది (తదనుగుణంగా మొత్తం చెల్లించబడుతుంది).<br>GPS సరిగ్గా నిర్వహించబడాలి మరియు GPS నివేదిక ఆధారంగా మాత్రమే చెల్లింపు సిఫార్సు చేయబడుతుంది.<br>(ఆమోదించబడిన రేటు T.S సంఖ్య EE-IV- 58/2021-22, dt: 17-09-2021 కాపీ జతచేయబడింది). | **45,87,840.00** |
| | **మొత్తము** | **45,87,840.00** |
| | **Or say** | **45,88,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్యూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలను తొలగించుటకు 3 నెం. జటాయు వాహనములను 9 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా మొత్తము రూ.45,88,000.00 కి పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు 'e' ప్రొక్యుర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-117082/2022)

7/114- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో భవానీపురం నందు గల శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణ మండపమును శ్రీ యాంపాటి శ్రీనివాసరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.15-03-2019 నుండి ది.14-03-2022 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.10,64,989/-లు మరియు GST @ 18% రూ.1,91,698/-లతో కలిపి చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.36/474, ది.19-03-2016ను చదవడమైనది.

శ్రీ యాంపాటి శ్రీనివాసరావు, లీజుదారుడు శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణ మండపము యొక్క లీజు కాలపరిమితి ది.15-03-2022తో ముగిసినందున, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంచి మరియొక మూడు సంవత్సరములకు లీజు పొడిగించవలసినదిగా కోరియున్నారు.

అందుపై తెలియజేయునదేమనగా, గౌరవ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) మునిసిపల్ కార్పోరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీ చేసినందున, G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ లేదా 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసియున్నది.

తదుపరి, సమీప ప్రస్తుత అద్దె విలువ ఆధారముగా నిర్ణయించిన అద్దె కన్నా ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల అధికముగా వున్నందున లీజు అద్దె 33 1/3% రూ.3,54,960/-లు పెంచి రూ.14,19,949/-లు సంవత్సరపు అద్దెగా నిర్ణయించి మరియు దీనిపై అమలులో వున్న GST @ 18% రూ.2,55,591/-లు అదనముగా కలిపి చెల్లించు షరతుపై లీజుదారుడు శ్రీ యాంపాటి శ్రీనివాసరావు గారికి శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణ మండపము లీజును ది.15-03-2022 నుండి ది.14-03-2025 వరకు మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకుగాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-108585/2014 – E.No.11373)

8/115- విజయవాడ నగరపాలక సంస్థ గౌరవ మేయరు గారు తేది: 26.5.2022 గల తమ లేఖ యందు, కార్పోరేటర్లు, YSRCP ఫ్లోర్ లీడరు, డిప్యుటీ మేయరు, కో-ఆప్షన్ మెంబర్లు, MLC లతో కూడిన సభ్యులు గల బృందము తేది: 11.06.2022 నుండి 22.6.2022 (12 రోజులు) వరకు జమ్మూ & కాశ్మీరు నుండి న్యూ ఢిల్లీ వరకు గల మునిసిపల్ కార్పోరేషన్ల యందు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించుటకు విజ్ఞాన యాత్రకు వెళ్ళుచున్నారనియూ, ఆ యాత్రకు డా. ఎ.రవిచంద్, వి.ఎ.ఎస్. (VAS) గారిని గైడుగా సహకరించుటకు మరియు ఒక ఆఫీసు సబార్డినేటును కూడా వారితో యాత్రకు పంపవలసినదిగాను, సదరు విజ్ఞాన యాత్రకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగాను కోరియున్నారు. YSRCP ఫ్లోర్ లీడరు గారు తేది: 26.5.2022 గల తమ లేఖ యందు, ఈ యాత్రకు కావలసిన నిధులను 2022-23 బడ్జెట్ నుండి విడుదల చేయవలసినదిగా కోరినారు. మరియు YSRCP ఫ్లోర్ లీడరు గారు తేది: 30.5.2022 గల తమ లేఖ యందు, ఈ విజ్ఞాన యాత్రకు 43 మంది సభ్యులు వెళ్ళుచున్నామనియూ, దొడ్ల రామారావు టూర్స్ అండ్ ట్రావెల్స్, విజయవాడ వారు ఈ విజ్ఞాన యాత్రకు కావలసిన ఏర్పాట్లు చేయుటకుగాను ఒక్కొక్కరికి రూ.78,000 (సుమారుగా) ఖర్చు అగునని వారి అంచనా ఇచ్చినారనియూ, కావున ఆ సొమ్ము రూ.33,54,000/- మంజూరు చేయవలసినదిగా కోరినారు.

గౌరవ మేయరు గారు మరియు YSRCP ఫ్లోర్ లీడరు గారు కోరిన విధముగా డా. ఎ.రవిచంద్, VAS గారిని ఈ విజ్ఞాన యాత్రకు లైజన్ ఆఫీసరు గా నియమించుచూ, 43 మంది సభ్యులకు విజ్ఞాన యాత్రకు ఏర్పాట్లు చేయుటకుగాను రూ.33,54,000/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) అడ్వాన్సు మంజూరు చేయుట జరిగినది. కానీ సదరు

అడ్వాన్సు మంజూరు చేయుట కొరకు కావలసిన మొత్తము సొమ్ము అనగా రూ.33,54,000/-, నగరపాలక సంస్థ 2022-2023 సంవత్సరపు External Tours / Study Tours కు కేటాయించిన బడ్జెట్ నందు కేవలము రూ.30.00 లక్షలు మాత్రమే కేటాయించబడినందు వలన మిగిలిన రూ.3.54 లక్షలు సొమ్మును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నిధుల నుండి అత్యవసరముగా మంజూరు చేయుట జరిగినది.

తదుపరి YSRCP ఫ్లోర్ లీడరు గారు తేది: 6.6.2022 గల తమ లేఖలో కార్పొరేటర్ల బృందము తో విజ్ఞాన యాత్రకు వెళ్ళబోవుచున్న 45 మంది సభ్యుల వివరములు ఈ దిగువ పట్టికలో చూపిన విధముగా తెలిపినారు.

| *వరుస నెంబరు* | *వార్డు నెంబరు* | *పేరు* | *హోదా* |
|---|---|---|---|
| 1 | 1 | ఉద్దంటి సునీత | కార్పొరేటరు |
| 2 | 2 | అంబడిపూడినిర్మల కుమారి | కార్పొరేటరు |
| 3 | 3 | భీమిశెట్టిప్రవల్లిక | కార్పొరేటరు |
| 4 | 5 | కలపాలఅంబేద్కర్ | కార్పొరేటరు |
| 5 | 6 | వియ్యపుఅమర్ నాథ్ | కార్పొరేటరు |
| 6 | 8 | చెన్నుపాటిఉషారాణి | కార్పొరేటరు |
| 7 | 9 | చెన్నుపాటికాంతిశ్రీ | కార్పొరేటరు |
| 8 | 13 | ముమ్మనేనివెంకట ప్రసాద్ | కార్పొరేటరు |
| 9 | 14 | చింతలసాంబశివ రావు | కార్పొరేటరు |
| 10 | 17 | తంగిరాలరామిరెడ్డి | కార్పొరేటరు |
| 11 | 18 | వెంకటసత్యనారాయణ | కార్పొరేటరు |
| 12 | 20 | అడపాశేషగిరి | కార్పొరేటరు |
| 13 | 21 | పుప్పాలనరస కుమారి | కార్పొరేటరు |
| 14 | 22 | తాటిపర్తికొండారెడ్డి | కార్పొరేటరు |
| 15 | 26 | వల్లభనేనిరాజేశ్వరి | కార్పొరేటరు |
| 16 | 29 | కొంగితలలక్ష్మీపతి | కార్పొరేటరు |
| 17 | 30 | భీమిరెడ్డిశివ వెంకట జానారెడ్డి | కార్పొరేటరు |
| 18 | 32 | చన్నగిరిరామమోహన రావు | కార్పొరేటరు |
| 19 | 33 | వల్లూరిఎన్.డి.ఎస్. మూర్తి | కార్పొరేటరు |
| 20 | 36 | బాలిగోవిందు | కార్పొరేటరు |
| 21 | 38 | షేక్రహమతున్నీసా | కార్పొరేటరు |
| 22 | 39 | గుడివాడనరేంద్ర రాఘువ | కార్పొరేటరు |
| 23 | 40 | యారడ్లఆంజనేయ రెడ్డి | కార్పొరేటరు |
| 24 | 41 | మొహమ్మద్ఇర్ఫాన్ | కార్పొరేటరు |
| 25 | 44 | మైలవరపురత్నకుమారి | కార్పొరేటరు |
| 26 | 45 | మైలవరపుమాధురీ లావణ్య | కార్పొరేటరు |

| | | | |
|---|---|---|---|
| 27 | 47 | గోదావరిగంగ | కార్పొరేటరు |
| 28 | 48 | అత్తలూరిఆదిలక్ష్మి | కార్పొరేటరు |
| 29 | 49 | బుల్లావిజయ కుమార్ | కార్పొరేటరు |
| 30 | 51 | మరుపిళ్ళరాజేష్ | కార్పొరేటరు |
| 31 | 53 | మహాదేవుఅప్పాజీ రావు | కార్పొరేటరు |
| 32 | 54 | అబ్దుల్అకీమ్ అర్షద్ | కార్పొరేటరు |
| 33 | 55 | శీరంశెట్టిపూర్ణచంద్ర రావు | కార్పొరేటరు |
| 34 | 56 | యలకలచలపతి రావు | కార్పొరేటరు |
| 35 | 58 | అవుతు శ్రీశైలజ | గౌ. డిప్యూటీ మేయర్ |
| 36 | 61 | ఉమ్మడిరమాదేవి | కార్పొరేటరు |
| 37 | 62 | అలంపూరువిజయలక్ష్మి | కార్పొరేటరు |
| 38 | 63 | మోదుగులతిరుపతమ్మ | కార్పొరేటరు |
| | | | |
| 39 | | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ | కో-ఆప్షన్ మెంబర్ |
| 40 | | శ్రీ సయ్యద్ అలీమ్ | కో-ఆప్షన్ మెంబర్ |
| | | | |
| 41 | | డా. ఎ.రవిచంద్ | VAS |
| 42 | | ఎం.డి.రూహుల్ల | MLC |
| 43 | | కె.శివ ప్రసాద్ | రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ |
| 44 | | ఎల్.దివ్య | డేటా ఎంట్రీ ఆపరేటర్ |
| 45 | | పి.బుజ్జి బాబు | ఆఫీసు సబార్డినేట్,<br>YSRCP ఫ్లోర్ లీడరు<br>గారి ఛాంబరు |

పైన తెలిపిన పట్టిక యందు 38 మంది గౌరవ కార్పొరేటర్లు, 2 కో-ఆప్షన్ మెంబర్లు, 1 MLC లతో పాటుగా 1 లైజన్ ఆఫీసరు, 1 ఆఫీసు సబార్డినేట్, 1 రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ మరియు 1 డేటా ఎంట్రీ ఆపరేటర్ ను కూడా ఈ యాత్ర యందు సభ్యులుగా చేర్చుకొనుట జరిగినది.

కావున (i) ఈ విజ్ఞాన యాత్రకు 41 మంది గౌరవ సభ్యులతో పాటు హాజరయిన డా. ఎ.రవిచంద్, వి.ఎ.ఎస్, కుమారి ఎల్. దివ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్, శ్రీ శివప్రసాద్, రిటైర్డ్ వర్క్ ఇన్ స్పెక్టర్ మరియు శ్రీ బుజ్జి బాబు, YSRCP ఫ్లోర్ లీడరు గారి ఛాంబరు నందు ఆఫీసు సబార్డినేట్ గా విధులు నిర్వర్తిస్తున్న APCOS వర్కరు, వారి పేర్లను ర్యాటిఫై చేయవలసినదిగానూ;

(ii) ఈ విజ్ఞాన యాత్ర కొరకు డా.ఎ.రవిచంద్, వి.ఎ.ఎస్ గారికి రూ.33,54,000/-(అక్షరాలా ముప్పయి మూడు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) అడ్వాన్సుగా మంజూరు చేయుచూ ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగానూ;

(iii) సదరు విజ్ఞాన యాత్రకు మొత్తము రూ.35,20,329/- (అక్షరాలా ముప్పయి అయిదు లక్షల ఇరవై వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) ఖర్చు అయినదనియూ, అందు అడ్వాన్సుగా మంజూరు చేసిన రూ.33,54,000/- (అక్షరాలా ముప్పయి మూడు లక్షల

యాబై నాలుగు వేల రూపాయలు మాత్రమే) లను మినహాయించుకొని, మిగిలిన సొమ్ము రూ.1,66,329/- (అక్షరాలా ఒక లక్షా అరవై ఆరు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) తాను ఖర్చు పెట్టి యున్నాననియూ, కావున సదరు సొమ్ము రూ.1,66,329/- (అక్షరాలా ఒక లక్షా అరవై ఆరు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) లను తనకు చెల్లించవలసినదిగా, డా.ఎ.రవిచంద్, వి.ఎ.యస్. & విజ్ఞాన యాత్ర లైజన్ ఆఫీసరు కోరియున్నందున సదరు మొత్తము రూ.1,66,329/- (అక్షరాలా ఒక లక్షా అరవై ఆరు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) లను వారికి చెల్లించుటకుగానూ;

(iv) ఎక్స్టర్నల్ టూర్స్ / స్టడీ టూర్స్ నిమిత్తము 2022-23 బడ్జెట్ హెడ్ ఆఫ్ అక్కౌంట్ 2500-20-203 (పేజీ నెంబరు-40) నందు రూ.30.00 లక్షలు మాత్రమే కేటాయించబడి యున్నందున, మిగిలిన ఖర్చు రూ.5,20,329/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై వేల మూడువందల ఇరవై తొమ్మిది మాత్రమే) లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ట్రాన్స్ ఫర్ చేయుటకుగానూ అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు ప్రియాంబుల్ స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.M1-109296/2022)

9/116- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్ డివిజన్-1 నందు మంచినీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండా పన్ను వచ్చుచున్నది అని అర్జీలు వచ్చి ఉన్నవి. గ్రూప్ హౌస్ మరియు కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణ సమయంలో బిల్డర్ ద్వారా నిర్మాణ ప్రకారం మళ్లీ నూతన మీటర్ కనెక్షన్ తీసుకొని ఉన్నారు. పాత కనెక్షన్ మీద ఉన్న టాప్ పన్ను తొలగించమని ఉన్నప్పటికి అప్పట్లో ఎటువంటి సమాచారము గాని ఫిర్యాదుగాని చేయలేని కారణమున టాప్ రేట్ టాక్స్ తొలగించలేదు. మీటర్ కనెక్షన్ తీసుకొనుట వలన పాత పన్ను మరియు కొత్త మీటర్ మీదను కలిపి రెండు నీటి పన్నులు వచ్చుచున్నవి. ఈ విధముగా మొత్తము వర్క్ డివిజన్-1 నందు 13 అర్జీలు వచ్చినవి. ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నది అని తెలిసియున్నది. మరియు “కుళాయి మేళా “సమయంలో మంచి నీటి కుళాయి కనెక్షన్ వేయకుండా పన్ను మాత్రమే వేసినారు అని తెలిసియున్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్లైన్లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుంది కానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్ డివిజన్-1 పరిధిలోని 13 కనెక్షన్ల లో 9 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్నది మరియు 3 కనెక్షన్ల కి మీటర్ మీద, టాప్ రేట్ మీద రెండు నీటి పన్నులు మరియు 1 కనెక్షన్ కి ఒక్క పంపునకు బదులు 3 పంపులకు డిమాండ్ వచ్చుచున్నది. సదరు వివరములు ఈ క్రింది పట్టికలో తెలియచేయటమైనది.

| S. No. | Division No. | Name and Address of the Petitioner | Assessment No. | Water Tap Connection HSC No. | Date from which water tax is being recieved | Pending Water Tax Dues in Rs. (as on today) | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 48 | SK. Hussain Bee W/o. Mastan D.No 4-3/1-89, Eidga Mahal street, Vijayawada. | 107301 3368 | 107303 9160 | 30/12/2003 | 16,704 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 2 | 45 | Karri Lakshmi W/o. Murthy D.No:3-2-41B/1 Ramarajyanagar, Vijayawada. | 107315 7441 | 107301 8535 | 1/10/2002 | 21,764 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 3 | 48 | Sabeerunnisa Begum D.No:4-4/2-25, near TMHS school, Chittinagar, Vijayawada. | 107301 2752 | 107309 1363 | 1/4/1993 | 28,016 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 4 | 45 | Thokala Koteswari D.No:76-16-28, Eklavya nagar, Bhavanipuram, Vijayawada. | 107303 6368 | 107309 6252 | 1/10/2002 | 28,616 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 5 | 41 | A.V. Chandrasekhar D.No:76-1-138B, Dargah plots, Bhavanipuram, Vijayawada. | 107315 9548 | 107301 0549 | 17/11/2009 | 13,804 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 6 | 38 | M. Vijaya Bharati D.No:1-1-154, Lakshman singh street, Raavi chettu centre, Vidhyadarapuram, Vijayawada. | 107300 0188 | 107302 1528 | 1/6/2004 | 26,616 | No Water tap connection but levied Water tax in Demand notice. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 7 | 40 | Ch. Tirupati Reddy D.No:76-8/8-12, Akula Rajeswara Rao street, Bhavanipuram, Vijayawada. | 107303 7723 | 107303 0759 | 1/4/2017 | 19,020 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 8 | 52 | M. Pydi Thalli, Wo. Lakshmi Naidu, D.No:9-16-23B, Makina vari street, Kothapeta, Vijayawada. | 107316 4642 | 107301 0543 | 1/6/2004 | 25,068 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 9 | 37 | MUKKA NAGA SATISH S/o. VENKATA RAMANA, D. No.12-15-47, Nehru Road One town. | 107302 7316 | 107301 9412 | 1/4/1993 | 74,864 | No Water tap connection but levied Water tax in Demand notice. |
| 10 | 40 | Ch. Ramalingeswara Rao W/o. Lakshmi Naidu D.No:76-10-8/1, Gandhi bomma street, Bhavanipuram, Vijayawada. | 107315 8608 | 107301 8161 | 10/2/2017 | 44,382 | Water tax levied on both Tap rate and Meter rate system. Tap rate system to be deleted. |
| 11 | 47 | BALIVADA RAMA RAO PATNAYAK , D.No.5-7/8-56/1 G.F- B,C Syndicate bank colony. | 107301 5927 | 107310 4153 | 21/01/2006 | 7,704 | Water tax levied on both Tap rate and Meter rate system. Tap rate system to be deleted. |
| 12 | 34 | SAI SREENIVASA CONSTRUCTIONS, D.No. 18-4-48, Kedereswar peta. | 107304 9657 | 107305 6817 | 1/4/1993 | 3,852 | Water tax levied on both Tap rate and Meter rate system. Tap rate system to be deleted. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | 54 | Madiri prabhakar rao, D.No.8-16-18, Madiravari veedhi, Wyinchipeta. | 1073029187 | 1073027428 | 1/4/1993 | 42,744 | Levied three tap connections in demand notice instead of Single tap connection. Two tap connections to be deleted in demand notice. |

కావున పైన పట్టికలోని

1) Sl.No.1 నుండి 8 వరకు నీటి పన్ను బకాయిలను రద్దు చేసి ఇకపై నీటి పన్ను రాకుండా చేయుటకు
2) Sl.No.9 నుండి 12 వరకు ప్రస్తుతము ఉన్న ట్యాప్ రేట్ బకాయలు రద్దు చేసి మీటరు పద్ధతిపై బిల్లు ఇచ్చుటకు మరియు టాప్ రేట్ మీద రెండు నీటి పన్నులు రాకుండా చేయుటకు మరియు
3) Sl.No.13 కు ప్రస్తుతము అదనముగా ఉన్న రెండు పంపుల బిల్లు బకాయిలు రద్దు చేసి మూడు పంపులకు వచ్చుచున్న డిమాండ్ మార్చి ఒక్క పంపు డిమాండ్ వేయుటకుగాను CDMA వారికి లేఖ పంపుటకు అనుమతి కోరుచూ రాసిన ప్రియాంబులు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E6-116251/2022)

10/117- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న రాధాకృష్ణ రోడ్డు నుండి వారధి (తారకరామనగర్ కట్ట) వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు బాగా దెబ్బతింది. ఈ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ ట్రంక్ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న రోడ్డు బాగా దెబ్బతింది. ప్రస్తుతం ఆ రోడ్డులో గుంతలు ఏర్పడి వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డివిజన్ కార్పొరేటర్ మరియు కాలనీ వాసుల కోరిక మేరకు వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డుకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 18 | Providing CC Road from RadhaKrishna Road to Varadhi along North side of Trakarama nagar Katta in Ranigarithota, Division No.18. | 49.90 |
| | | **Total** | **49.90** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.45.50 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-117061/2022)

11/118- విజయవాడ నగరపాలక సంస్థ క్రీడా విభాగమునకు సంబంధించి నగరంలోని గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ జిమ్ నందు పూర్తి స్థాయిలో వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయకపోవుటచే జిమ్ నందు చేరుటకు క్రీడాకారులు ఆసక్తి చూపించని కారణముగా ప్రస్తుతము వసూలు చేయు రుసుములు నెలకు పెద్దలకు రూ.400/- మరియు విద్యార్ధులకు రూ.200/-లను నెలకు పెద్దలకు రూ.200/- మరియు విద్యార్ధులకు రూ.100/- గా తగ్గింపు చేయవలసి యున్నది.

కావున పై పేర్కొన్న విధముగా గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ జిమ్ నెలవారీ రుసుములను పై విధముగా తగ్గింపును నిర్ణయించుటకు ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి అనుమతి కొరకు సమర్పించటమైనది.

(ఆర్‌సి.స్పోర్ట్స్ /116809/2022)

12/119- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ Roc.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.01.07.2022 మరియు U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.05.09.2022 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.02.2021 నుండి 31-08-2022 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 55 అత్యవసర పనులను వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము చేపట్టుట జరిగినది మరియు వీటితో పాటు మరికొన్ని 24 అత్యవసర పనులను చేపట్టుట జరిగినది మొత్తము 79 పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము నందు Dt.01.02.2021 నుండి 30-08-2022 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 79 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E6-111306/2020)

13/120- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని వన్ టౌన్ 53వ డివిజన్ యందు డ్రైయిన్ వీధి అవుట్ ఫాల్ డ్రైయిన్ గోడలు ఎత్తు పెంచి, డ్రైయిన్ పైన ఆర్.సి.సి స్లాబులు మరియు యం.యస్ గ్రేటింగ్స్ ఏర్పాటు చేయుటకు అంచనాలను తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.40,00,000/- లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.40,00,000/- లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| *Sl.No* | *Name of the work* | *Estimate Amount in Lakhs* |
|---|---|---|
| 1 | 53వ డివిజన్ నందు గల డ్రెయిన్ స్ట్రీట్ అవుట్ ఫాల్ డ్రెన్ గణపతిరావు రోడ్ నుండి గులాంమోహిద్దిన్ వీధి వరకు డ్రెయిన్ గోడలు ఎత్తు పెంచుట మరియు దెబ్బతిని పడిపోయిన ప్రదేశాలలో డ్రెయిన్ గోడలు నిర్మించుట మరియు డ్రెయిన్ పైన ఆర్.సి.సి స్లాబులు మరియు యం.యస్ గ్రేటింగ్స్ ఏర్పాటు చేయుట గురించి.<br>డ్రెయిన్ లెంగ్త్ – 220.00మీ, డ్రెయిన్ వెంట్ – 1.80 మీ. | 40.00 |
| | మొత్తము | 40.00 |

అంచనా విలువ రూ.40,00,000/- రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-117162/2022)

14/121- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో విభాగములో పరిపాలనా అవసరము దృష్ట్యా 2019-2022 సంవత్సరం వరకు 51 వర్క్యులను నామినేషన్ పద్దతిపై ప్రతి పని రూ.5.00 లక్షల లోపల నిర్వహించుట జరిగినది. పని వివరములు ఈ క్రింద విధముగా పేర్కొనబడినవి.

| ***Sl. No.*** | ***Objection No.*** | ***Bill No.*** | ***Date*** | ***Name of the Work*** | ***File No.*** | ***Contractor Name*** | ***Estimate amount Rs.*** |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 94 | 1863 | 22-02-21 | Prov. GPS tracking system, MIS reports for 200 no of vehicles in VMC for the period of 5 months. | Rc.V1-138556/2019 | M/s Dreamstep Software Innovations (P) Ltd. | 3,50,000.00 |
| 2 | 97 | 1882 | 23-02-21 | Prov. gas pipe line for existing bio methanization plant to STP and shifting of generator of Ajith singh nagar. | RcV1-102246/2020 | M/s Arivu bio Energy, Tamilnadu | 4,60,000.00 |
| 3 | 10 | 87 | 27-04-21 | Engage of 6 nos of tractors with truck for transportation of silt, tree branches and garbage from divisions (15, 45, 54, 59, 14, 53, 50,43, 44, 56, 37, 55, 42, 8, 3, 4, 10, 42, 9, 12 and 35) in city to existing VMC transfer stations for the month of January 2020. | RcV1-117366/2020 | Smt. Y.Rama Devi, Vijayawada. | 3,85,100.00 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 4 | 11 | 88 | 27-04-21 | Engage of 6 nos. of tractors with truck for transportation of silt, tree branches and garbage from divisions (16, 22, 14, 19 & 20, 5 & 6, 35, 29, 28, 30, 50 and 6) in city to existing VMC transfer stations for the month of February 2020. | RV1-117367/2020 | Smt. Y.Rama Devi, Vijayawada. | 3,60,200.00 |
| 5 | 12 | 89 | 27-04-21 | Engage of 6 nos of tractors with truck for transportation of silt, tree branches and garbage from div,s (28, 35, 37, 16, 45, 8, 9, 13, 19/20, 7, 15, 2, 16, 33, 1, 12, 43/44, 23/24, 59, 49, 21, 53, 35/37, 32/34 and jakkampudi) in city to existing VMC transfer stations | RV1-117363/2020 | Smt. Y.Rama Devi, Vijayawada. | 38,600.00 |
| 6 | 13 | 90 | 27-04-21 | Engage of 6 nos of tractors with truck for transportation of silt, tree branches and garbage from div,s (15, 36/40, 57, 45, 22, 50, 19/20, 23/24, 54, 51, 55, 59, 53, 10, 9, 12, 11 and 16) in city to existing VMC transfer stations for the month of December 2019 | RV1-117364/2020 | Smt. Y.Rama Devi, Vijayawada. | 33,600.00 |
| 7 | 20 | 145 | 03-05-21 | Collection, transportation and maintenance of MSW from 32 Nos<br>smart bins to excel transfer station for the month of Oct-2020 | RV1-100861/2020 | M/s Eco Garb | 3,35,000.00 |
| 8 | 21 | 146 | 03-05-21 | Collection, transportation and maintenance of MSW from 32 Nos smart bins to excel transfer station for the period of 1-11-2020 to 17-12-2020 | Rc.V1-102092/2021 | M/s Eco Garb | 4,97,000.00 |
| 9 | 63 | 485 | 29-06-21 | Engaging of 4000 lts capacity 3 nos of water tankers and 2 nos of spray water tankers with pump set on hire basis for maintain of greenery in Circle 3 for the period of 1 month i.e 2/2021 to Horticulture section. | Rc.V1-103032/2021 | Sri.Ch. Rambabu | 3,02,500.00 |
| 10 | 64 | 487 | 29-06-21 | Engaging of 4000 lts capacity 3 nos of water tankers and 1 no of spray water tankers with pump set on hire basis for maintain of greenery in Circle 2 for the period of 1 month i.e 2/2021 to<br>Horticulture section. | Rc.V1-103031/2021 | Sri.Ch. Rambabu | 2,36,000.00 |
| 11 | 65 | 499 | 02-07-21 | Engage of 2 Nos of tractors with truck for transportation of garbage from circle 1 area AMOH 1 from 23-5-19 to 31-8-19. | Rc.V1-108415/2020 | Sri. D.Ramesh | 3,63,000.00 |
| 12 | 86 | 582 | 24-07-21 | Engaging of 8000 lts capacity airtech machine (suction cum jetting vehicle) bearing no AP 09Y 3877 for the period from 1/11/19 to 30-11-2019 for maintenance of underground drainage system in circle 1 area. | Rc V1-110469/21 | Sri. V. Prabhakar Rao | 2,72,000.00 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | 87 | 583 | 24-07-21 | Engaging of 8000 lts capacity airtech machine (suction cum jetting vehicle) bearing no.AP 09Y 3877 for the period from 24/07/20211/10/19 to 31-10-2019 for maintenance of underground 1/10/19 to 31-10-2015 for drainage system in circle 1 area. | Rc V1-110466/21 | Sri.V. Prabhakar Rao | 2,81,000.00 |
| 14 | 93 | 634 | 02-08-21 | Supply and delivery of plastic dust bins with LID of 60 ltrs capacity of 247 nos blue & 247 nos green colour dust bins to AMOH 3 & 4 areas in VMC | Rc V1-103363/21 | M/s Speed Home Products | 4,99,500.00 |
| 15 | 94 | 635 | 02-08-21 | Supply and delivery of plastic dust bins with LID of 60 ltrs capacity of 247 nos blue & 247 nos green colour dust bins to AMOH 3 & 4 areas in VMC | Rc V1-103361/21 | M/s Speed Home Products | 4,99,500.00 |
| 16 | 95 | 638 | 02-08-21 | Supply and delivery of sanitizers providing for ward secretaries, volunteers, ward special cell and PMU section to VMC (due to corona virus) | Rc V1-106250/21 | M/s Speed Home Products | 2,95,000.00 |
| 17 | 96 | 643 | 02-08-21 | Manufacture, supply and delivery of 12 Ltrs capacity polypropylene copolymer (PPCP virgin material) dust bins in green, blue, & Red colors for wet, dry & Domestic hazardous wastefrom the households in the model wards 27th & 36th div.s inWest constituency area of VMC. | Rc V1-108124/21 | M/s Central Instituteof Plastics Engineering & Technology, Hyd | 4,85,000.00 |
| 18 | 97 | 647 | 02-08-21 | Manufacture, supply and delivery of 12 itrs capacity polypropylene copolymer (PPCP virgin material) dust bins in green, blue, & Red colors for wet, dry & Domestic hazardous waste from the households in the model wards 39th & 42th divisions in West constituency area of VMC. | Rc V1-108125/21 | M/s Central Institute of Plastics Engineering & Technology, Hyd | 4,95,000.00 |
| 19 | 98 | 648 | 02-08-21 | Manufacture, supply and delivery of 12 Ltrs capacity polypropylene copolymer (PPCP virgin material) dust bins in green, blue, & Red colors for wet, dry & Domestic hazardous waste from the households in the model wards 4th & 10th divisions in West constituency area of VMC. | Rc V1-108122/21 | M/s Central Institute of Plastics Engineering & Technology, Hyd | 4,80,000.00 |
| 20 | 111 | 705 | 21-08-21 | Engage of 4 nos. of Tractors and truck & 4 man power helpers to transportation of garbage from AMOH 1 &2 areas in City to existing VMC transfer stations for swatchh survekshan-2021 for the period of 1 month | Rc V1-103380/21 | Sri Ch.Purna Chandra rao | 3,00,000.00 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 21 | 112 | 723 | 23-08-21 | Engage of 4 nos of Tractors and truck & 4 man power helpers to transportation of garbage from AMOH 3 & 4 areas in City to existing VMC transfer stations for swatchh survekshan 2021 for the period of 1 month | Rc V1-103382/21 | Sri. Ch.Purna Chandra rao | 3,00,000.00 |
| 22 | 113 | 724 | 23-08-21 | Engage of 12 Nos of tractors and Truck to transportation of Debris, tree bushes and garbage from all division in city to existing VMC transfer stations for the period of 18 days | Rc V1-103788/21 | Sri. Ch.Purna Chandra rao | 4,45,000.00 |
| 23 | 114 | 735 | 26-08-21 | Engage of 1 No of 8 KL capacity truck mounted sewer suction cum jetting machine in Circle 3 area in VMC on hire basis for the period of 1 month. | RcV1-105075/21 | Sri.Ch.Purna Chandra rao | 2,60,000.00 |
| 24 | 151 | 928 | 07-10-21 | Engaging of JCB on hire basis for leveling and sectioning of VMC 928 07/10/2021 sites and remove & Lifting garbage in drains in VMC limits from RxV1-111410/2021 22-06-2021 to 14-07-2021. | RcV1-111410/21 | Sri. K. Panduranga Rao | 3,20,000.00 |
